ఎటూ తేల్చుకోలేకపోతున్నా..

బీఏ, బీఎల్ చేశాను. 'ప్రాక్టీస్ చేస్తే నిలదొక్కుకోవడానికి సమయం పడుతుంది. ఉద్యోగంలో చేరమంటున్నారు స్నేహితులు. నాకేమో ప్రాక్టీస్ చేయాలనుంది. ఆర్థిక పరిస్థితులు బాగా లేవు. ఎటూ తేల్చుకోలేకపోతున్నా. – డి.రామకృష్ణ

■ స్నేహితులు, కౌన్సెలర్లు సలహాలు మాత్రమే ఇవ్వగలరు. చివరి నిర్ణయం మాత్రం మీరే తీసుకోవాలి. ముందుగా సీనియర్ లాయర్ దగ్గర కొంతకాలం జూనియర్‌గా పనిచేసి, వృత్తి నైపుణ్యాలు మెరుగుపరచుకోవాలి. తర్వాత ప్రాక్టీస్ పెట్టాలి. సొంతంగా ప్రాక్టీస్ పెట్టాక, కొంతకాలం వరకు కేసులు ఎక్కువగా రాకపోవచ్చు. లాయర్ల సంఖ్య అధికంగా ఉండటం వల్ల పోటీ కూడా ఎక్కువగానే ఉంది. మీరు లాయర్‌గా స్థిరపడటానికి చాలా సమయం కూడా పట్టవచ్చు. ఉద్యోగం చేస్తే స్థిరమైన ఆదాయం ఉండొచ్చు కానీ, ఉద్యోగం రావడానికి ఎక్కువ సమయం అవసరం అవ్వొచ్చు. మీ దృష్టిలో ఉద్యోగం అంటే న్యాయవ్యవస్థకు సంబంధించిన ఉద్యోగమా, ఇతర ప్రభుత్వ/ ప్రైవేటు ఉద్యోగమా అనేది చెప్పలేదు. ప్రాక్టీస్ చేయడమా, ఉద్యోగం చేయడమా అనేది మీ వ్యక్తిగత నిర్ణయం. జీవితంలో ఆర్థిక స్థాయితో పాటు మనసుకు నచ్చిన పని చేయడం కూడా ముఖ్యం. లాయర్‌గా ప్రాక్టీస్ చేయాలన్న బలమైన కోరిక ఉంటే, అందుకు తగ్గ ప్రయత్నాలు చేస్తే భవిష్యత్తులో ఉన్నత స్థాయికి వెళ్లగలుగుతారు. కెరియర్‌లో రిస్క్ తీసుకోవడం, ఉద్యోగ భద్రత, పరిమిత జీతం, అపరిమితమైన పేరు ప్రఖ్యాతులు, మెరుగైన ఆదాయం లాంటి వాటిని పరిగణనలోకి తీసుకొని నచ్చిన నిర్ణయం దిశగా అడుగులేయండి.

– ప్రొ. బెల్లంకొండ రాజశేఖర్, కెరియర్ కౌన్సెలర్

తాజా ఇంటర్న్‌షిప్‌లు

హైదరాబాద్‌లో సింప్లిఫై సొల్యూషన్స్ సంస్థలో

1. గ్రాఫిక్ డిజైన్
స్టైపెండ్: నెలకు రూ.4,000
నైపుణ్యాలు: అడోబ్ ఆఫ్టర్ ఎఫెక్ట్స్, ఇలస్ట్రేటర్, ప్రీమియర్ ప్రో, కోరల్‌డ్రా
దరఖాస్తు గడువు: మార్చి 29
internshala.com/i/2deb4d

2. కంటెంట్ రైటింగ్
స్టైపెండ్: నెలకు రూ.4,000
నైపుణ్యాలు: కంటెంట్ రైటింగ్
దరఖాస్తు గడువు: మార్చి 28
internshala.com/i/0a02e6

3. మార్కెటింగ్
స్టైపెండ్: నెలకు రూ.8,000
నైపుణ్యాలు: డిజిటల్ మార్కెటింగ్
దరఖాస్తు గడువు: మార్చి 28
internshala.com/i/837c00

4. రిక్రూట్‌మెంట్
ప్రదేశం: హైదరాబాద్, గుంటూరు, విజయవాడ, విశాఖపట్నం
స్టైపెండ్: నెలకు రూ.5,000
నైపుణ్యాలు: ఇంగ్లిష్ మాట్లాడటం, రాయటం, ఎంఎస్-ఎక్సెల్
దరఖాస్తు గడువు: మార్చి 28
internshala.com/i/48f54d

ప్రూఫ్‌రీడింగ్
సంస్థ: సిద్ధి వినాయక క్రియేటివ్ ల్యాబ్స్
స్టైపెండ్: నెలకు రూ.10,000
నైపుణ్యాలు: ప్రూఫ్‌రీడింగ్, తెలుగు మాట్లాడటం దరఖాస్తు గడువు: మార్చి 27
internshala.com/i/822379

వర్క్ ఫ్రమ్ హోమ్
గ్రాఫిక్ డిజైన్
సంస్థ: అంకుర్ ఆదిత్య
స్టైపెండ్: నెలకు రూ.3,000
నైపుణ్యాలు: అడోబ్ ఆఫ్టర్ ఎఫెక్ట్స్, ఇలస్ట్రేటర్, ఇన్‌డిజైన్, ఫొటోషాప్, కోరల్‌డ్రా
దరఖాస్తు గడువు: ఏప్రిల్ 5
internshala.com/i/56cb41

టెక్‌వూప్
1. కంటెంట్ రైటింగ్
స్టైపెండ్: నెలకు రూ.3,000
నైపుణ్యాలు: ఇంగ్లిష్ మాట్లాడటం, రాయటం
దరఖాస్తు గడువు: ఏప్రిల్ 5
internshala.com/i/919f58
2. వీడియో ఎడిటింగ్/ మేకింగ్
స్టైపెండ్: నెలకు రూ.8,000
నైపుణ్యాలు: అడోబ్ ప్రీమియర్ ప్రో, కేన్వా, ఫైనల్ కట్ ప్రో, సోనీ వెగాస్ ప్రో, వీడియో ఎడిటింగ్, వీడియో మేకింగ్
దరఖాస్తు గడువు: ఏప్రిల్ 5
internshala.com/i/eb6917

మలి సెషన్లో మెరవండి ఇలా!

జేఈఈ మెయిన్

జేఈఈ మెయిన్-2024 సెషన్-2 పరీక్ష ఏప్రిల్ 4 నుంచి ఆరంభం కాబోతోంది. ఇప్పుడు మిగిలిన ఈ కొద్దిరోజుల్లో సన్నద్ధతను ప్రణాళికాబద్ధంగా కొనసాగిస్తే.. పరీక్షలో గరిష్ఠ స్కోరు సాధించేందుకు ఆస్కారం ఉంటుంది.

జనవరి 27 నుంచి ఫిబ్రవరి 1 వరకు నిర్వహించిన జేఈఈ మెయిన్-2024 మొదటి సెషన్ ఫలితాలు విడుదల య్యాయి. గత 2 సంవత్సరాలతో పోల్చుకుంటే జేఈఈ మెయిన్-2024 మొదటి సెషన్ రాసిన విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరిగింది. జేఈఈ మెయిన్-2024 సిలబస్‌ను కొంతమేరకు తొలగించినందువల్ల (ముఖ్యంగా కెమిస్ట్రీ) ఈ సంఖ్య కాస్త పెరిగిందని చెప్పొచ్చు.

జేఈఈ మెయిన్ 2024 సెషన్-1 ప్రశ్నపత్రాల సరళి, ప్రశ్నల స్థాయిని పరిశీలిస్తే, 2023లో కంటే కాస్త తక్కువగా ఉన్నాయనిపిస్తుంది. జేఈఈ మెయిన్-2023లో జనవరి, ఏప్రిల్ సెషన్స్ రెండింటిలోనూ మ్యాథ్స్, కెమిస్ట్రీల్లో పలు షిఫ్ట్‌ల్లో ప్రశ్నల స్థాయి కాస్త కఠినంగానే ఉంది. కఠినమంటే.. కొన్ని ప్రశ్నలు కాస్త అడ్వాన్స్‌డ్ పరీక్షలోని ప్రశ్నల స్థాయిని పోలివుంటే.. మరికొన్ని ప్రశ్నలు.. సాధన కోసం ఎక్కువ సమయం పట్టేలా ఉన్నాయి. కానీ జేఈఈ మెయిన్-2024 సెషన్-1లో గణితంలో కాస్త సమయం తీసుకునేవి 4 నుంచి 6 ప్రశ్నలను ఒకటి రెండు షిఫ్టులు మినహా మిగిలిన అన్నింటిలోనూ ఇచ్చారు. కెమిస్ట్రీలో మాత్రం ఎన్‌సీఈఆర్‌టీ పుస్తకం అంశాలతో ముడిపడిన ప్రశ్నలు మాత్రమే, చాలావరకూ తేలికపాటివి అడిగారు. ఫిజిక్స్ వరకు తేలిక స్థాయి నుంచి మధ్యమ స్థాయి ప్రశ్నలను అడిగారు.

మొదట కెమిస్ట్రీతో మొదలుపెట్టి, తర్వాత ఫిజిక్స్‌పై దృష్టి పెట్టి, ఈ రెండు సబ్జెక్టులను 90 నిమిషాల కాలవ్యవధిలో పూర్తి చేస్తే.. మ్యాథ్స్‌లోని ప్రశ్నలను సాధించడానికి మిగిలిన 90 నిమిషాలు చక్కగా సరిపోతాయి. ఇలా సమయాన్ని చక్కగా ఉపయోగించుకున్న విద్యార్థికి మూడు సబ్జెక్టుల్లో మంచి స్కోరు సాధించడం కష్టమేమీ కాదు.

మ్యాథమెటిక్స్‌లో...

సెషన్–1లో 10 పేపర్లలో మ్యాథ్స్‌లో ఎక్కువ ప్రశ్నలు అడిగిన చాప్టర్లు–

1. సీక్వెన్సెస్ అండ్ సిరీస్ 2. వెక్టర్స్
3. 3డీ 4. లిమిట్స్, కంటిన్యుటీ అండ్ డిఫరెన్షియబిలిటీ
5. డెఫినిట్ ఇంటిగ్రేషన్స్ 6. డిఫరెన్షియల్ ఈక్వేషన్స్
7. ఏరియాస్ అండర్ ద కర్వ్ 8. బైనామియల్ థియరం
9. ప్రాబబిలిటీ అండ్ పెర్మ్యుటేషన్స్ - కాంబినేషన్స్
10. కాంప్లెక్స్ నంబర్స్

ఇందులో డెఫినిట్ ఇంటిగ్రేషన్స్, ఏరియాస్ అండర్ ద కర్వ్, డిఫరెన్షియల్ ఈక్వేషన్స్, ప్రాబబిలిటీ అండ్ పెర్మ్యుటేషన్స్- కాంబినేషన్స్, కాంప్లెక్స్ నంబర్స్ ఇంటర్ ద్వితీయ సంవత్సరపు సిలబస్‌లోనివి.

ముందుగా తెలుసుకోవాల్సిన అంశాలు

- సెషన్–1లో మ్యాథమెటిక్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీల్లో ఎక్కువగా ప్రశ్నలు అడిగిన చాప్టర్లు ఏవి?
- అందులో ఎన్ని చాప్టర్లు ఇంటర్మీడియట్ రెండో సంవత్సరానికి చెందినవి?
- ఇప్పుడున్న వ్యవధిలో పట్టు సాధించాల్సిన చాప్టర్లు ఏవి?

ఈ విషయాలపై అవగాహన చాలా అవసరం.

ఫిజిక్స్‌లో:

ఎక్కువగా ప్రశ్నలు అడిగిన చాప్టర్లు –

1. వర్క్, పవర్, ఎనర్జీ
2. రిజిడ్ బాడీ డైనమిక్స్
3. ఫ్లూయిడ్స్, సర్ఫేస్ టెన్షన్, వెలాసిటీ
4. ఎలాస్టిసిటీ
5. థర్మోడైనమిక్స్
6. ఎర్రర్స్ అండ్ మెజర్‌మెంట్స్
7. ఎలక్ట్రోస్టాటిక్స్
8. గ్రావిటేషన్
9. కరెంట్ ఎలక్ట్రిసిటీ
10. మ్యాగ్నటిజం, ఈఎంఐ, ఏసీ 11. ఆప్టిక్స్

ఇందులో 7 నుంచి 11 వరకు చాప్టర్లన్నీ రెండో సంవత్సరం సిలబస్‌లోనివే.

కెమిస్ట్రీలో...

ఎక్కువ ప్రశ్నలు అడిగిన చాప్టర్లు–

ఆర్గానిక్ కెమిస్ట్రీ:

1. నామిన్‌క్లేచర్ 2. ఈడీఈ 3. హాలోజన్ డెరివేటివ్స్
4. కార్బోనిల్స్ కాంపౌండ్స్ 5. ఆరోమేటిక్ కాంపౌండ్స్
6. ప్యూరిఫికేషన్ అండ్ స్పెసిఫికేషన్ టెక్నీషియన్

వీటిల్లో 2, 3 చాప్టర్లు ఇంటర్ ద్వితీయ సంవత్సరానికి చెందినవి.

ఫిజికల్ కెమిస్ట్రీ:

1. మోల్ కాన్సెప్ట్ 2. థర్మోడైనమిక్స్ అండ్ పీసీ
3. కెమికల్ కైనటిక్స్ 4. ఎలక్ట్రో కెమిస్ట్రీ

3, 4 చాప్టరు ద్వితీయ సంవత్సరానికి చెందినవే.

ఇన్‌ఆర్గానిక్ కెమిస్ట్రీ:

1. పీరియాడిక్ ప్రాపర్టీస్ 2. కెమికల్ బాండింగ్
3. కోఆర్డినేషన్ కాంపౌండ్ 4. పి-బ్లాక్
5. డి-ఎఫ్-బ్లాక్ 6. సాల్ట్ ఎనాలిసిస్ (ప్రాక్టికల్ కెమిస్ట్రీ)

ఇందులో 3, 4, 5, 6 చాప్టర్లు ఇంటర్ ద్వితీయ సంవత్సరానికి చెందినవే.

ఉన్న వ్యవధిలో కనీసం పైన పేర్కొన్న ద్వితీయ సంవత్సరంలోని చాప్టర్లపై పట్టు సాధిస్తే జేఈఈ మెయిన్ సెషన్–2లో గణనీయంగా స్కోరు పెంచుకోవచ్చు.

జేఈఈ మెయిన్-2023 ర్యాంక్స్ వర్సెస్ పర్సంటైల్స్ కటాఫ్స్

ర్యాంకు రేంజి	పర్సంటైల్ రేంజ్
1. 1-20	99.999 -- పర్సంటైల్ పైన
2. 100 లోపు	99.994 -- పర్సంటైల్ పైన
3. 1,000 లోపు	99.92 -- పర్సంటైల్ పైన
4. 5,000 లోపు	99.54 -- పర్సంటైల్ పైన
5. 10,000 లోపు	99.02 -- పర్సంటైల్ పైన
6. 20,000 లోపు	97.91 -- పర్సంటైల్ పైన

సెషన్-2 తర్వాత మేలో విడుదల చేసే జేఈఈ మెయిన్-2024లో కూడా ఇంచుమించుగా కటాఫ్‌లు పైవిధంగానే ఉంటాయని అంచనా.

వీటిని పాటించండి

- మ్యాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీల్లో ఎక్కువ శాతం ప్రశ్నలు వచ్చిన చాప్టర్ల నుంచి మొదటి సంవత్సరానికి సంబంధించినవి సాధన చేయడం మంచిది.
- కెమిస్ట్రీ సబ్జెక్టు వరకు ఎన్‌సీఈఆర్‌టీ పాఠ్యపుస్తకాల్లోని అంశాలపైనే దృష్టి పెట్టండి. ఎందుకంటే సెషన్-1లో ఒకటి లేదా రెండు పేపర్లలో మినహా 99.9 శాతం ప్రశ్నలు ఎన్‌సీఈఆర్‌టీ పాఠ్యపుస్తకాల్లోని అంశాలకు మాత్రమే పరిమితమై ఇచ్చారు. చాలా తేలిక స్థాయిలో ప్రశ్నలు వచ్చాయి. సెషన్-2లో కూడా అలాగే ఉండొచ్చు. అందుకని ఈవిధంగా చదివితే సాధారణ విద్యార్థి కూడా కెమిస్ట్రీలో 100కు 60కి పైగా మార్కులు సులువుగా సాధించవచ్చు.
- ఫిజిక్స్‌లో ప్రశ్నలు ఎక్కువ శాతం తేలికపాటి నుంచి మధ్యమ స్థాయిలో ఉన్నాయి. ఎక్కువ శాతం డైరెక్ట్ ఫార్ములా బేస్డ్ ప్రాబ్లమ్స్, థియరీ ప్రశ్నలు అడిగారు. ఇచ్చిన న్యూమరికల్ ప్రాబ్లమ్స్ సాధించడానికి ఎక్కువ సమయం కూడా తీసుకోనవసరం లేదు. ప్రతి పేపర్లో 15 నుంచి 20 ప్రశ్నలు చాలావరకు తేలికగా, డైరెక్టుగా ఉన్నాయి. కచ్చితత్వం మెరుగుపరుచుకునే దిశగా సాధన చేయండి.
- జేఈఈ మెయిన్‌లో కీలకమైన పాత్ర మ్యాథమెటిక్స్‌దే. కాన్సెప్ట్, ఫార్ములాల్లో పట్టు సాధించినవారికి మ్యాథమెటిక్స్ ఏ మాత్రం కష్టం కాదు. ఫిజిక్స్, కెమిస్ట్రీలతో పోలిస్తే మ్యాథమెటిక్స్ సెషన్-1లో జరిగిన 10 పేపర్లలో ప్రతి పేపర్లో 4 నుంచి 5 కాస్త సమయం తీసుకున్నవి ఉన్నాయి. కానీ అన్నీ సిలబస్ దాటి పోలేదన్న విషయం మరిచిపోవద్దు.
- ఎక్కువ మాక్ టెస్ట్‌లు సాధన చేయటం మేలు.
- సెషన్-1లోని ప్రశ్నపత్రాలన్నీ సాధన చేయండి. అంతేకాకుండా ప్రశ్నల శైలిని అర్థం చేసుకుని అటువంటి తరహా ప్రశ్నలు మరింతగా సాధన చేయడం మరవద్దు.
- నమూనా పరీక్ష రాసేటప్పుడు వచ్చే సందేహాలన్నింటినీ పరీక్ష తర్వాత అధ్యాపకులను అడిగి నివృత్తి చేసుకోండి.
- జేఈఈ-మెయిన్‌లో మొదట వీలైనంతవరకు గరిష్ఠ స్కోరు సాధించే దిశగా ప్రణాళికలు వేసుకోవాలి. దానికి ఏ సబ్జెక్టుకు ఎంత టైమ్ ఇవ్వాలి అనేది చాలా ముఖ్యం. పేపర్‌ని బట్టి ప్రణాళికలు మార్చుకోవాలి.
- సెషన్-1లో మాదిరిగానే సెషన్-2 ఉంటుంది అనే స్థిరమైన అభిప్రాయానికి వెంటనే రాకండి. 'పేపర్ ఎలా ఇచ్చినా, నేను బాగా రాయాలి' అనే సంకేతాలు మీ మెదడుకు ఇచ్చుకుని ముందుకు సాగండి.
- మంచి ఆహారం, నిద్ర ఎంతైనా అవసరం. ఒత్తిడి అనేది సహజం. మీకు మాత్రమే ఒత్తిడి ఉంటుందన్న అపోహ నుంచి బయటకు రండి.
- ఎన్ని ప్రశ్నలు రాశారన్నది ముఖ్యం కాదు. ఎన్ని సరిగ్గా గుర్తించారన్నదే ముఖ్యం. అదే మీ మార్కులనూ, ర్యాంకునూ నిర్ణయిస్తుంది.
- సీబీఎస్ఈ ఫిజిక్స్, కెమిస్ట్రీ ప్రాక్టికల్ మాన్యువల్స్ చదవడం మరిచిపోవద్దు. వాటి నుంచి 4-5 ప్రశ్నలు వస్తాయి.

– ఎం. ఉమాశంకర్
శ్రీచైతన్య ఐఐటీ జాతీయ సమన్వయకర్త

నోటీస్ బోర్డు

ప్రభుత్వ ఉద్యోగాలు

సెయిల్‌లో ఎగ్జిక్యూటివ్, నాన్ ఎగ్జిక్యూటివ్‌లు

ఝార్ఖండ్ రాష్ట్రంలోని స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా లిమిటెడ్, బొకారో స్టీల్ ప్లాంట్... 108 ఎగ్జిక్యూటివ్, నాన్ ఎగ్జిక్యూటివ్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

I. ఎగ్జిక్యూటివ్ 1. సీనియర్ కన్సల్టెంట్ 2. కన్సల్టెంట్/ సీనియర్ మెడికల్ ఆఫీసర్ 3. మెడికల్ ఆఫీసర్ 4. అసిస్టెంట్ మేనేజర్

II. నాన్ ఎగ్జిక్యూటివ్ 5. ఆపరేటర్ కమ్ టెక్నీషియన్ (బాయిలర్)
6. అటెండెంట్ కమ్ టెక్నీషియన్ (బాయిలర్)
7. మైనింగ్ ఫోర్‌మాన్ 8. సర్వేయర్
9. ఆపరేటర్ కమ్ టెక్నీషియన్ (మైనింగ్/ఎలక్ట్రికల్)
10. మైనింగ్ ఫోర్‌మ్యాన్ 11. అటెండెంట్ కమ్ టెక్నీషియన్ ట్రెయినీ

అర్హత: పోస్టును అనుసరించి 10వ తరగతి, సంబంధిత విభాగంలో ఐటీఐ, డిప్లొమా, డిగ్రీ, పీజీతో పాటు పని అనుభవం.
ఎంపిక: కంప్యూటర్ ఆధారిత పరీక్ష, స్కిల్/ ట్రేడ్ టెస్ట్, ఇంటర్వ్యూ ఆధారంగా. **ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ:** 07-05-2024.
వెబ్‌సైట్: https://sail.co.in/

కాటన్ యూనివర్సిటీలో టీచింగ్ సిబ్బంది

గువాహటిలోని కాటన్ యూనివర్సిటీ.. రెగ్యులర్ ప్రాతిపదికన 167 టీచింగ్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
- ప్రొఫెసర్: 21
- అసోసియేట్ ప్రొఫెసర్: 46
- అసిస్టెంట్ ప్రొఫెసర్: 100

అర్హత: సంబంధిత విభాగంలో మాస్టర్ డిగ్రీ, పీహెచ్‌డీతో పాటు పని అనుభవం.
విభాగాలు: ఆంత్రోపాలజీ, బోటనీ, ఇంగ్లిష్, మ్యాథ్స్, హిస్టరీ, లా, ఫిజిక్స్, జువాలజీ, కామర్స్, హిందీ, సైకాలజీ తదితరాలు.
ఈ–మెయిల్: recruit2024@cottonuniversity.ac.in
దరఖాస్తులు పంపాల్సిన చిరునామా: ద రిజిస్ట్రార్, కాటన్ యూనివర్సిటీ, పాన్‌బజార్, గువాహటి-781001.
సాఫ్ట్ కాపీలు పంపేందుకు చివరి తేదీ: 02-04-2024.
హార్డ్ కాపీలు పంపేందుకు చివరి తేదీ: 08-04-2024.
వెబ్‌సైట్: https://cottonuniversity.ac.in/

కేంద్ర శాఖల్లో స్పెషలిస్ట్, సైంటిస్ట్‌లు

దేశవ్యాప్తంగా కేంద్ర శాఖలు/ విభాగాల్లో 147 పోస్టుల భర్తీకి యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ దరఖాస్తులు కోరుతోంది.

- సైంటిస్ట్-బి (మెకానికల్): 01
- ఆంత్రోపాలజిస్ట్ (ఫిజికల్ ఆంత్రోపాలజీ): 01
- స్పెషలిస్ట్ గ్రేడ్-III, అసిస్టెంట్ ప్రొఫెసర్ (అనస్తీషియాలజీ): 48
- స్పెషలిస్ట్ గ్రేడ్-III, అసిస్టెంట్ ప్రొఫెసర్ (కార్డియో వాస్కులర్, థొరాసిక్ సర్జరీ): 05
- స్పెషలిస్ట్ గ్రేడ్-III, అసిస్టెంట్ ప్రొఫెసర్ (నియోనటాలజీ): 19
- స్పెషలిస్ట్ గ్రేడ్-III, అసిస్టెంట్ ప్రొఫెసర్ (న్యూరాలజీ): 26
- స్పెషలిస్ట్ గ్రేడ్-III, అసిస్టెంట్ ప్రొఫెసర్ (ఆబ్‌స్టేట్రిక్స్, గైనకాలజీ): 20
- స్పెషలిస్ట్ గ్రేడ్-III, అసిస్టెంట్ ప్రొఫెసర్ (ఫిజికల్ మెడిసిన్, రిహాబిలిటేషన్): 05
- అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ (వాటర్ రిసోర్సెస్): 04
- సైంటిస్ట్-బి (సివిల్ ఇంజినీరింగ్): 08
- సైంటిస్ట్-బి (ఎలక్ట్రానిక్స్/ ఇన్‌స్ట్రుమెంటేషన్): 03
- అసిస్టెంట్ డైరెక్టర్ (సేఫ్టీ): 07

అర్హత: సంబంధిత విభాగంలో డిగ్రీ, పీజీతో పాటు పని అనుభవం.
ఎంపిక: రిక్రూట్‌మెంట్ టెస్ట్, ఇంటర్వ్యూ తదితరాల ఆధారంగా.
దరఖాస్తు రుసుము: రూ.25. ఎస్సీ/ ఎస్టీ/ దివ్యాంగులు/ మహిళా అభ్యర్థులకు ఫీజు లేదు.
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 11-04-2024.
వెబ్‌సైట్ : https://upsc.gov.in/recruitment/recruitmentnadvertisement

వాక్ ఇన్

ఈఎస్ఐసీ మెడికల్ కాలేజీలో మెడికల్ పోస్టులు

అల్వార్ (రాజస్థాన్)లోని ఈఎస్ఐసీ-, మెడికల్ కాలేజ్ అండ్ హాస్పిటల్... కాంట్రాక్ట్ మెడికల్ పోస్టుల భర్తీ చేయబోతోంది.
1. ప్రొఫెసర్ 2. అసోసియేట్ ప్రొఫెసర్ 3. అసిస్టెంట్ ప్రొఫెసర్ 4. సీనియర్ రెసిడెంట్ 5. సూపర్ స్పెషలిస్ట్ 6. అడ్జంక్ట్ ఫ్యాకల్టీ

స్పెషాలిటీ: అనస్తీషియా, అనాటమీ, బయోకెమిస్ట్రీ, డెంటిస్ట్రీ, ఈఎన్‌టీ, ఫోరెన్సిక్ మెడిసిన్, జనరల్ మెడిసిన్, జనరల్ సర్జరీ, మైక్రోబయాలజీ, పీడియాట్రిక్స్ తదితరాలు.
అర్హత: ఎంబీబీఎస్, సంబంధిత స్పెషాలిటీలో మెడికల్ పీజీ, పీజీ డిప్లొమా, ఎండీ, డీఎన్‌బీ, డీఎం, ఎంసీహెచ్‌తో పాటు పని అనుభవం.
దరఖాస్తు రుసుము: రూ.225. ఎస్సీ/ ఎస్టీ, మహిళలు, ఎక్స్‌సర్వీస్‌మెన్, దివ్యాంగ అభ్యర్థులకు ఫీజు లేదు.
ఇంటర్వ్యూ తేదీలు: ఏప్రిల్ 02, 03.
వేదిక: అకడమిక్ బ్లాక్, ఈఎస్ఐసీ ఎంసీహెచ్, దేసులా మియా, అల్వార్ (రాజస్థాన్).
వెబ్‌సైట్: https://mcalwar.esic.gov.in/

3 నెలల్లో గేట్ మొదటి ర్యాంకు!

మనదేశంలో ఏటా దాదాపు 8 లక్షల మందికిపైగా గేట్ (గ్రాడ్యుయేట్ ఆప్టిట్యూడ్ టెస్ట్ ఇన్ ఇంజినీరింగ్) పరీక్ష రాస్తుంటారు. ఇంజినీరింగ్ తర్వాత ఎంటెక్‌లో చేరి ఉన్నత విద్యను అభ్యసించడానికి మాత్రమే కాదు.. ఓఎన్‌జీసీ, ఎన్టీపీసీ, గెయిల్, ఐవోసీఎల్ వంటి ప్రముఖ ప్రభుత్వ రంగ సంస్థల్లో ఉద్యోగాలకు సైతం గేట్ స్కోర్ ప్రామాణికం. ఇంతటి ప్రాముఖ్యం కలిగిన పరీక్షలో ఈఈఈ విభాగంలో మొదటి ర్యాంకు సాధించాడు గజ్వేల్‌కు చెందిన ఏడెల్లి సాయికిరణ్. ఈ విజయం ఎలా సాధ్యమైందో తన మాటల్లోనే...

"మాది సిద్దిపేట్ జిల్లా గజ్వేల్. అమ్మానాన్న ప్రభుత్వ ఉపాధ్యాయులు, చెల్లి ఇంటర్మీడియట్ చదువుతోంది. జేఈఈలో ఆలిండియా 7వ ర్యాంకు వచ్చింది. ఐఐటీ ఖరగ్‌పూర్‌లో ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్‌లో చేరాను. చాలా మంది ఆ ర్యాంకుతో కంప్యూటర్ సైన్స్ తీసుకోవచ్చు, ఎలక్ట్రికల్ ఎందుకు అనేవారు. కానీ నాకు ఈ సబ్జెక్టు బాగా నచ్చింది. అందరూ వెళ్తున్నారని నచ్చని మార్గంలో వెళ్లలేం కదా! అందువల్ల నేను అనుకున్న ఈఈఈలోనే చేరాను. మా అమ్మానాన్నలు కూడా నా నిర్ణయానికి మద్దతిచ్చారు.

● బీటెక్ పూర్తవుతుంది అనగా ప్రాంగణ ఎంపికల్లో ఏడాదికి రూ.30 లక్షల ప్యాకేజీతో ఉద్యోగం వచ్చింది. అందులో చేరిపోదాం అనుకున్నా. 2023 ఏప్రిల్‌లో చదువు పూర్తయ్యింది, అక్టోబరులో ఉద్యోగంలో చేరాలి. కానీ జాయినింగ్ డేట్‌కు రెండు రోజుల ముందు ఆర్థిక మాంద్యం కారణంగా నా జాబ్ ఆఫర్‌ను రివోక్ చేస్తున్నట్లు కంపెనీ ప్రకటించింది. దీంతో కొంచెం గందరగోళానికి గురయ్యాను.

● అప్పటికే గేట్ పరీక్షకు దరఖాస్తు చేసి ఉన్నాను. ఉద్యోగం వస్తే అందులో చేరి పరీక్షకు సన్నద్ధం అవుదాం అనుకున్నాను. కానీ రాకపోయే సరికి పూర్తిగా గేట్ మీదనే దృష్టిపెట్టాను. ఈ ఏడాది ఫిబ్రవరిలో పరీక్ష జరిగింది. అంటే అక్టోబరు చివరి నుంచి ఫిబ్రవరి వరకూ మాత్రమే నాకున్న సమయం. ఇంచుమించు మూడు నెలల కాలంలో చదవగలనా అనే సందేహం నాకు రాలేదు. అప్పటికే జేఈఈ ర్యాంకు సాధించిన ఆత్మవిశ్వాసంతో ఎలా అయినా ఫస్టు ర్యాంకు కొట్టాలని చదవడం మొదలుపెట్టాను.

వ్యూహాత్మకంగా..

సాధారణంగా గేట్ పరీక్ష సన్నద్ధత కోసం విద్యార్థులు ఏడాది వరకూ సమయం కేటాయిస్తారు. కానీ నాకు దొరికింది కేవలం మూడు నెలలు. అందువల్ల బేసిక్స్ చదవడానికి తక్కువ ప్రాధాన్యం ఇస్తూ ఎగ్జామ్‌కి ఏది ముఖ్యం, ప్రశ్న ఎలా రావచ్చు అనేది ఆలోచిస్తూ చదువుతూ వెళ్లాను. ఏస్ అకాడమీ ఆన్‌లైన్ టెస్ట్ సిరీస్ ఉపయోగపడ్డాయి. కొన్ని చాప్టర్లకు యూట్యూబ్ వీడియోలు.. తక్కువ సమయంలో ఎక్కువ విషయం చెప్పేవి ఎంచుకుని చూసేవాడిని. మరికొన్నింటికి పుస్తకాలు చదివాను. సులభంగా చదవగలిగే అంశాలు, ఎక్కువ మార్కుల వెయిటేజీ కలిగిన పాఠాలకు అధిక ప్రాధాన్యం ఇస్తూ మిగతావాటిని సెకండరీ ప్రయారిటీతో చదువుకున్నాను.

● పరీక్షకు నెల రోజుల సమయం ఉందనగా పూర్తిగా టెస్ట్ సిరీస్‌లు రాయడం మొదలుపెట్టాను. అదే సమయంలో రివిజన్ కూడా చేశాను. సగటున రోజుకు 6 నుంచి 10 గంటలు చదివాను. కచ్చితంగా ఫస్ట్ ర్యాంకు కొట్టాలని ప్రయత్నించినా.. పేపర్ బాగా కష్టంగా వచ్చింది. ఎగ్జామ్ రాశాక ఆశించిన ర్యాంకు రాదేమోనని భయపడ్డాను. ఫలితాలు వచ్చాక లక్ష్యం నెరవేరినందుకు సంతోషంగా అనిపించింది.

● చాలామంది విద్యార్థులు కోచింగ్ లేకుండా మంచి మార్కులు రావడం కష్టం అనుకుంటారు, అది కేవలం అపోహ మాత్రమే. టైమ్‌ను సరిగ్గా మేనేజ్ చేసుకోవడం వస్తే ఎలాంటి శిక్షణ లేకుండానే చదువుకోవచ్చు. ప్రస్తుతం మొదటి ర్యాంకు రావడం వల్ల నచ్చిన కాలేజీలో సీటు దొరుకుతుంది. ఎక్కడ చేరాలి అనే దాని గురించి ఆలోచిస్తున్నా. అదే సమయంలో ఉద్యోగ ప్రయత్నాలు కూడా చేస్తున్నా.

● మొత్తం 100 మార్కుల పేపర్‌లో ఇంగ్లిష్, ఇంజినీరింగ్ మ్యాథమెటిక్స్‌లో 25 మార్కులు పూర్తిగా వచ్చేలా ప్రిపేర్ అయ్యాను. మిగతా అంతా సబ్జెక్టు మీద ప్రశ్నలు ఉంటాయి కాబట్టి చదవాల్సిన టాపిక్స్‌ను శ్రద్ధగా చదువుకున్నాను.

● ఏ సబ్జెక్టు చదివినా సరే అందులో లోతైన అవగాహన ఉంటే మార్కెట్‌లో అవకాశాలు ఉంటాయి. అందువల్ల విద్యార్థులు ఉద్యోగాల కోసం నచ్చని సబ్జెక్టులు చదువుతూ ఇబ్బంది పడనవసరం లేదు. పరీక్ష ఏదైనా ఒత్తిడి లేకుండా ఆత్మవిశ్వాసంతో పూర్తి ప్రయత్నం చేస్తే ఫలితం లభిస్తుంది.'

కెరియర్, ఉన్నతవిద్యలకు సంబంధించి మీకు ఏ సందేహాలు ఉన్నా వాటిని మాకు పంపండి. నిపుణులు సమాధానాలు ఇస్తారు.
చదువు
మా చిరునామా: చదువు, ఈనాడు కార్యాలయం, అనాజ్‌పూర్, అబ్దుల్లాపూర్‌మెట్ మండలం, రామోజీ ఫిల్మ్‌సిటీ – 501 512 edc@eenadu.in